స్థానికుడు, యువకుడు విద్యావంతుడైన నాకు ఒక్క చాన్స్ ఇవ్వండి :జొన్నలగడ్డ విజయ్ కుమార్ : | 1

నారద వర్తమాన సమాచారం

స్థానికుడు, యువకుడు విద్యావంతుడైన నాకు ఒక్క చాన్స్

ఎన్నికల ప్రచారంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) ఎమ్మెల్యే అభ్యర్థి న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ అభ్యర్థన

స్థానికుడు, యువకుడు విద్యావంతుడైన నేను రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ)తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నా ఒక్క చాన్స్ ఇవ్వాలని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ అభ్యర్దించారు. ఆదివారం ఉదయం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పుర వీధుల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ప్రజల్లో సామాజిక, ఆర్ధిక, రాజకీయ చైతన్యం పాటు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం యువత రాజకీయాల్లోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అదిశగానే నేను అడుగులు వేశానని నవశక నిర్మాణం కోసం ప్రజా సేవకై తొలి అడుగు వేశాని మీ అమూల్యమైన ఓటు “ కోటు ” గుర్తుకే వేసి నన్ను గెలిపించాలని కోరారు. ఈ నేపద్యంలో తాలూకా, ఆర్టీసీ బస్టాండ్, ఎన్జీవో హోమ్ సెంటర్ తదితర ప్రాంతాల్లో టీ దుకాణాలు,చికెన్, వివిధ వ్యాపార కూడళ్లలో ప్రచారం చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.